




# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట
బుధవారం 08 అక్టోబర్ 2025


## ఆధార్ కార్డు కష్టాలు
# తప్పేది ఎప్పుడు?

### ఆధార్ కార్డులో మార్పులు చేర్పుల కోసం పడికాపులు కాస్తున్న ప్రజలు

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండలంలో ఉన్నటువంటి ఆయా గ్రామాల ప్రజలకు ఆధార్ కార్డు కష్టాలు తప్పడం లేదు. నిజాంపేట నూతన మండలం ఏర్పడి 9 సంవత్సరాలు అవుతున్న ఆధార్ కార్డులో రామాయంపేట మండలం ఉండడంతో మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో ఉమ్మడి రామాయంపేట మండలం ఉండడంవల్ల అప్పట్లో నిజాంపేట మండల ప్రజలందరికీ రామాయంపేట మండల పేరిట ఆధార్ కార్డులు జారీ చేయడం జరిగింది. అంతలోనే

మిగతా 2 లో..

## రైల్వే లైన్ నిర్మాణం పనులను
# పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

చిన్నకోడూరు మండలం లోని గంగాపూర్ గ్రామ పరిధిలో రైల్వే లైన్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హైమావతి మంగళ వారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైల్వే లైన్ పనులు కొంత మంది రైతులు నష్టపరిహారం రాలేదని ఆపుతున్నారనే

మిగతా 2 లో..

# స్ట్రాంగ్ రూమ్ ఓట్ల లెక్కింపు కు కేంద్రం ఏర్పాట్ల పరిశీలన

### ఎన్నికల అధికారి రాహుల్ రాజ్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

స్ట్రాంగ్ రూము, ఓట్ల లెక్కింపుకు కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన ,జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ ఎంపిటిసి, జడ్పిటిసి , సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గురుకుల పాఠశాల /జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా



మిగతా 2 లో..

# జోరుగా బెల్టు దందా...



2 లో..







# స్ట్రాంగ్ రూమ్ ఓట్ల లెక్కింపు కు కేంద్రం ఏర్పాట్ల పరిశీలన



(మొదటి పేజీ తరువాయి..)

అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములు భద్రత, సీసీ కెమెరా, పోలీస్ బందోబస్తు ,ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి లోపాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, లెక్కింపు రూముల్లో విద్యుత్, లైటింగ్, భద్రత వంటి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల అధికారుల అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలు కల్పనపై ధ్రువీకరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జెడ్పీ సీఈవో ఎల్లయ్య,మెదక్ ఆర్డీవో రమాదేవి, ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు తదితరులు ఉన్నారు



# ఆధార్ కార్డు కష్టాలు తప్పేది ఎప్పుడు?




(మొదటి పేజీ తరువాయి..)

నిజాంపేట నూతన మండలం ప్రకటించడంతో అప్పటి ఆధార్ కార్డులో రామాయంపేట మండలం ఉండడం వల్ల మండల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు.గతంలో ఆధార్ కార్డుల కొరకే ప్రతి గ్రామంలో తాత్కాలిక ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేసి మార్పులు చేర్పులు చేసేవారని ఇప్పుడు అలా చేయకపోవడంతో నిజాంపేట మండల ప్రజలు రామాయంపేట,దుబ్బాక,లేదా బీబీపేట,వెళ్లాల్సి పరిస్థితి నెలకొంది. నిజాంపేటలో తాత్కాలిక సబ్ ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసినప్పటికీ ఆధార్ సెంటర్ నిర్వాహకుడు రెసిడెన్షియల్ సర్టిఫికెట్ లేకుండా ఆధార్ కార్డు మార్పులు చేర్పులు చేయడం లేదని లబ్ధిదారులు ఆరోపిస్తున్నారు.

నిజాంపేట మండలానికి చెందిన వారిమై ఉండి నిజాంపేట మండలం పేరు మార్పించుకునేందుకు రెసిడెన్షియల్ ఎందుకని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. రెసిడెన్షియల్ సర్టిఫికెట్ కొరకు అప్లై చేసి రెండు మూడు రోజులు అవుతున్న సర్టిఫికెట్ రావడం లేదని బాధితులు ఆరోపిస్తున్నారు.ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ చూపి ఆధార్ కార్డుకు సంబంధించి ప్రత్యేక చొరవతో లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా చూసేలా చర్యలు చేపట్టాలన్నారు.

# రైల్వే లైన్ నిర్మాణం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి..)

సమాచారం ప్రకారం ఆయా రైతులతో రెవెన్యూ మరియు పోలీస్ సిబ్బందితో కలిసి మాట్లాడారు. రైల్వే లైన్ పనులను ఆపడం సరైన చర్య కాదని ఎలాంటి సమస్య, నష్టపరిహారాలు ఉన్న కూడా తహసీల్దార్ లేదా ఆర్డీఓ కార్యాలయం దృష్టికి తెస్తే అధికారులు రైల్వే భూ సేకరణలో అవార్డ్ పాస్ మరియు ఇతరత్ర వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నిజనిర్ధారణ చేశాక అర్హులైన వారికి తప్పనిసరిగా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అబద్ధపు వివరాల వలన పనులు ఆపితే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో సదానందం, తహసిల్దార్ సలీం, పోలీస్ అధికారులు తదితరులు ఉన్నారు.

# జోరుగా బెల్టు దందా...

## కిరాణ షాపులు హెూటళ్లలో అమ్మకాలు

## పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

**సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్:**



నారాయణరావుపేటమండలంలోని గ్రామాలలో ఉన్న బెల్టు షాపుల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. కిరాణ దుకాణాలు, కొందరి ఇళ్ళల్లో, టీ స్టాళ్లలో అక్రమంగా మద్యాన్ని అమ్ముతున్నారు. మండలంలోని జక్కపూర్ గ్రామంలో ఉన్న వైన్స్ నుండి భారీ మొత్తంలో మద్యాన్ని తెచ్చుకొని, స్టాక్ చేసుకుంటూ అక్రమంగా అమ్ముతున్నారు. ప్రతీ గ్రామంలో కనీసం పది వరకు బెల్ట్ షాపులున్నాయంటే అతిశయోక్తి కాదు. భవన నిర్మాణ కూలీలు, కార్మికులు, చిరు వ్యాపారులకు ఉదయం నుంచే మద్యం అమ్ముతూ లిక్కర్ దందాను సాగిస్తున్నారు. గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్ముతున్నారని ఎక్సైజ్ అధికారులకు సైతం తెలిసినా వారు మామూళ్లకు మరిగి పట్టించుకోవడం లేదని ప్రజలంటున్నారు. ఇప్పటికి అయినా బెల్ట్ షాపులకు అక్రమంగా మద్యం సరఫరా చేస్తున్న వైన్స్ షాప్ యజమానిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



# మల్లెపల్లి బి ఆర్ఎస్ టికెట్ గుంతపల్లి వైపే ?

**కొండాపూర్ మేజర్ న్యూస్**

గుంతపల్లి, గోపులారం, మల్లెపల్లి మూడు గ్రామాలకు ఒక ఎంపీటీసీ ౦ ఈసారి టిఆర్ఎస్ బి ఆర్ ఎస్ టికెట్ గుంతపల్లి నేతలకే దక్కనుందా?

కొండాపూర్ మండలంలోని మల్లెపల్లి ఎంపీటీసీ స్థానానికి ఈసారి గుంతపల్లి గ్రామం వైపు అధిష్టానం చూపిన సంకేతాలు స్పష్టంగా కనబడుతున్నాయి.మల్లెపల్లి, గోపులారం, గుంతపల్లి ౦ మూడు గ్రామాలకు కలిపి ఒక ఎంపీటీసీగా ఉన్న ఈ ప్రాంతంలో, ఇప్పటివరకు గుంతపల్లి గ్రామానికి టిఆర్ఎస్ (ప్రస్తుతం బి ఆర్ ఎస్) నుండి ఎంపీటీసీ టికెట్ దక్కలేదు.పార్టీ ఆవిర్భావం నుండి పదేపదే టికెట్ మల్లెపల్లి, వైపే వెళ్ళడంతో గుంతపల్లి నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఈసారి తమ గ్రామానికి అవకాశం రావాలని బలంగా కోరుతున్నారు.సుమారు 1200 పైగా ఓట్లు గుంతపల్లిలో ఉండటంతో, పార్టీ గెలుపు సమీకరణాల్లో ఈ గ్రామం కీలక భూమిక వహిస్తుందని చెబుతున్నారు. పార్టీ టికెట్ ఇస్తే “గెలిపించి మాట నిలుపుకుంటాం” బి ఆర్ఎస్ నాయకులు హామీ ఇచ్చినట్లు సమాచారం.అధిష్టానం కూడా గ్రామస్థుల పట్టుదల, సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుంటూ గుంతపల్లి వైపే టికెట్ మళ్లించే అవకాశాలు బలంగా ఉన్నాయని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

# స్వచ్ఛత ఎక్కడ...

**-లక్ష్మీదేవి పల్లి జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్లో అపరిశుభ్రంగా టాయిలెట్లు, పిచ్చి మొక్కలతో నిండిన స్కూల్ పరిసరాలు.**

**-పట్టించుకోని విద్యాశాఖ అధికారులు**





ఇప్పటికైనా పిచ్చి మొక్కల్ని తొలగించి, టాయిలెట్లను శుభ్రపరచాలి.

**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

నారాయణరావుపేట మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ స్కూల్ అవరనలో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారంతో నిండిపోయింది. ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కల మధ్యలో నుండే విద్యార్థులు టాయిలెట్లకు వెళ్లాల్సి వస్తుండగా, టాయిలెట్ కు వెళ్లాలన్న ముక్కు మూసుకుని వెళ్లాల్సి వస్తోంది. టాయిలెట్ల డోర్లు సరిగా లేకపోవడం, వాటిని రోజు శుభ్రం చేయకపోవడంతో అవి దుర్గంధాన్ని వేద జల్లుతున్నాయి. నారాయణరావుపేట మండలానికి విద్యాశాఖ అధికారే ఈ స్కూల్ కు హెచ్ ఎం గా ఉన్నప్పటికీ, స్కూల్ పరిసరాలపై పట్టింపు లేకపోవడంతో గ్రామస్తులు స్వచ్ఛత ఎక్కడుంది అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు.



దండు భరత్, లక్ష్మీదేవి పల్లి గ్రామస్తుడు.

జడ్.పి .హెచ్.ఎస్ స్కూల్ ఆవర ణలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతోపాటు, టాయిలెట్ల డోర్లను సరి చేయించి, టాయిలెట్లను శుభ్రంగా చేయించి అందుబాటులోకి తీసుకురావాలి.

## వృద్ధురాలి పై హత్య యత్నం చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసిన పోలీసులు..



**దుబ్బాక /అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని పోత రెడ్డి పేట గ్రామానికి చెందిన కంకణాల శంకరయ్య ఆదివారం రోజున సాయంత్రం నాలుగున్నర గంటలకు ఉల్లిగడ్డలు అమ్ముకోవడానికి శంకరయ్య తన గ్రామంలోని అంగడికి వెళ్ళినాడు. అంగడి పూర్తయిన తర్వాత రాత్రి 7 గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చి చూడగా వాళ్ళ ఇంటి బెడ్ రూమ్ డోర్ పెట్టి ఉంది. వెంటనే డోర్ తెరిచి చూడగా తన భార్య రాజమణి తలకు బలమైన రక్త గాయాలతో ఇంట్లో పడి ఉందన్నారు, వెంటనే శంకరయ్య ఆమెను ఏం జరిగిందని అడుగగా శంకరయ్య అంగడికి వెళ్లిన తర్వాత సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో అదే గ్రామానికి చెందిన జూకంటి మల్లారెడ్డి అనే వ్యక్తి ఇంట్లోకి వచ్చి ఇంట్లో తేమ వస్తుంది అన్నారు కదా. ఎక్కడ వస్తుంది అని అడిగితే నేను లోపలి రూంలో తేమ వస్తుందని చూపించడానికి వెళ్లాను. మల్లారెడ్డి ఆమె వెనకాలే వెళ్లి ఆమె తలను పట్టుకొని గోడకేసి గుద్ది నాడని తెలిపారు. అక్కడే పక్కన ఉన్న బాటు తీసుకొని ఆమె తలపై బలంగా కొట్టి ఆమెను చంపడానికి ప్రయత్నించి పక్కనే ఉన్న పసుపు తీసుకుని ఆమె ముఖం మీద చల్లి ఆమె మెడలో నుండి రెండు వరసల బంగారు పుస్తెలతాడు. అందాజా అయిదు తులాలు కలది గుంజుకొని పారిపోయినాడని తన భర్తకు చెప్పిందన్నారు. వెంటనే భర్త గ్రామస్తులకు సమాచారం అందించి వారి సహాయంతో ఆమెను 108 అంబులెన్స్ ద్వారా సిద్ధిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినాడు. ఈ విషయంలో శంకరయ్య అక్బరు పేట భూంపల్లి స్టేషన్ లో ఫిర్యాదు మేరకు జూకంటి మల్లారెడ్డి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు. మల్లారెడ్డి ప్రస్తుతం పరారీలలో ఉన్నద న్నారు.

## రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం.....



**మద్దూరు/మేజర్ న్యూస్....**

మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామ్మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని గ్రామాల వివిధ రాజకీయ పార్టీల గ్రామ శాఖ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామ్మోహన్ మాట్లాడుతూ నేడు జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనుసరించవలసిన నియమ నిబంధనలకు గురించి వివిధ పార్టీల నాయకులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో తహసిల్దార్ ఏజి రహీం, జోనల్ ఆఫీసర్లు రామకృష్ణ, వరదరాజు, ఎంపీ ఓ గద్ద వెంకటేశ్వర్లు, ఏ ఎస్ ఐ సదాశివరావు, హెడ్ కానిస్టేబుల్ నాగిరెడ్డి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హనుమాన్ యూత్ కమిటీ ఎన్నిక...

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మద్దూరు మండలంలోని మర్మాముల గ్రామంలో మంగళవారం హనుమాన్ యూత్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం నూతనంగా హనుమాన్ యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. హనుమాన్ యూత్ కమిటీ అధ్యక్షునిగా జంగిలి మల్లేశం, ఉపాధ్యక్షుడిగా బుస రాజు, గణేష్, జాయింట్ సెక్రటరీ ఎస్ రాజశేఖర్, జనరల్ సెక్రెటరీ ఎం సాయి, ఏసీ మెంబర్లు గా జి రజనీకాంత్, ఎస్ పవన్, జి వెంకటేష్, జె సాయికిరణ్, లను యూత్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ అంశంపై సుప్రీంకోర్టు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

**రిజర్వేషన్ అమలుపై కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి**

**బిజెపి ద్వంద నీతి, కుట్రలపై ప్రజలను చైతన్యం చేస్తాం**

**జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్**



**గజ్వేల్, మేజర్ న్యూస్ :**

42 శాతం రిజర్వేషన్ అంశంపై సుప్రీంకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 60 శాతానికి పైగా బలహీన వర్గాల జనాభా ఉన్నప్పటికీ, కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం జాగృతి ఉద్యమించి బలహీన వర్గాల ప్రజల్లో కదలిక తెచ్చినట్లు గుర్తు చేశారు. ఈ క్రమంలో వారి నుండి సంపూర్ణ మద్దతు దక్కుతున్నట్లు తెలిపారు. అయితే సుప్రీంకోర్టు నిర్ణయంలో కాంగ్రెస్ తన వంతు పాత్ర పోషించగా, బిజెపి మాత్రం ద్వంద నీతి ప్రదర్శిస్తూ అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. ముఖ్యంగా 42 శాతం రిజర్వేషన్ పై బిజెపి పార్టీ చీఫ్ మాట్లాడిన తీరు సిగ్గుచేటుగా ఉందని, మద్దతు ఇస్తున్నట్లు ప్రకటిస్తూనే పార్లమెంటులో స్పందన లేకపోవడం, గవర్నర్ వద్ద బిల్లు పెండింగులో ఉండడం ద్వారా బిజెపి కుటిల యత్నాలు ప్రజలు గ్రహిస్తున్నట్లు చెప్పారు. కాగా 42 శాతం రిజర్వేషన్ పై ఈనెల 8వ తేదీన హైకోర్టులో విచారణ జరగుతున్నందున కాంగ్రెస్ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. అలాగే పేద ప్రజలపై భారము మోపకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన బస్సు చార్జీల నిర్ణయం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం అన్ని పార్టీలు మద్దతు ప్రకటించాలని, లేనిపక్షంలో ప్రజలే వారికి తగిన బుద్ధి చెప్తారని వివరించారు.

# భూసేకరణ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్.....హైమావతి



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణ ప్రక్రియ గూర్చి రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ హైమావతి మంగళ వారం రోజున సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ఆయా మండలాల వారిగా భూ సేకరణ వివరాల గూర్చి రెవెన్యూ అధికారులతో చర్చించి ఆయా గ్రామాల వారిగా ఒక పక్క ప్రణాళిక తో భూ సేకరణ వేగవంతం చెయ్యాలనీ తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు వలన ఆయా ప్రాంతాలు ఎలా అభివృద్ధి చెందుతాయి క్లుప్తంగా వివరించాలన్నారు. ఈ మొత్తం ప్రక్రియలను ఆర్డీఓ చంద్రకళ ఆధ్వర్యంలో తహసీల్దార్లు ఇతర సిబ్బంది భూ సేకరణ యుద్ధ ప్రాతిపదకన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించిన.......

## జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి......హైమావతి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో కాన్ఫరెన్స్ హల్ లో గ్రామపంచాయతీ ఎన్నికల విధులు నిర్వహించే స్టేజ్- 1 లో 176 అర్ఓ, 176 ఏఅర్ఓ ల మరియు స్టేజ్ -2 లో 608 అర్ఓ లకు సంబంధించి రాండమైజేషన్ ప్రక్రియ జిల్లా ఎన్నికల అధికారి హైమావతి ఆద్వర్యం లో నిర్వహించారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అర్ఓ, ఏఅర్ఓ లు కేటాయించిన వారికి రాండమైజేషన్ చేశారు. వీరికి నిర్ణయించిన తేదీన ఎన్నికల సంబంధించి మాస్టర్ ట్రైనర్ తో శిక్షణ తరగతులు నిర్వహణ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరిమ అగ్రవాల్, అబ్దుల్ హమీద్, జెడ్పీ సిఈఓ రమేష్, డిపిఓ దేవకిదేవి, డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, ఈడిఎం ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.




# ప్రమాదకరంగా ఉన్న రోడ్డు సవరణ చేయాలి

## మున్సిపల్ కమిషనర్ కె రమేష్ కుమార్. పంచాయతీ రాజ్ శాఖ ఏ ఈ రిజ్వాన్ లకు వినతి పత్రం





**ధర్మాజీపేట గ్రామస్థులు..**

దుబ్బాక మేజర్ న్యూస్: ఇటీవల దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట కు వెళ్ళే రోడ్డు వర్షాల కారణంగా రోడ్డు అద్వన్న పరిస్థితిలో ఉండటం మూలమలుపులు రోడ్డు కు ఇరువైపుల చెరువు ఉండటం తో బైక్ పై బార్య భర్త ఇద్దరు పిల్లలు ధర్మాజీ పేట నుండి దుబ్బాక దవాఖానకు వస్తున్న క్రమములో మూలమలపు వద్ద బైక్ అదుపు తప్పి చెరువులోకి దూసుకు పోవడం వల్ల చెరువులో పడి పోయారు. అది గమనించిన స్థానికులు అక్కడికి చేరుకుని ముగ్గురిని కాపాడారు. చిన్న పాప చెరువులోకి కొట్టుకు పోయి మృతి చెందినది. ఈ విషయం దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ పంచాయతీ రాజ్ శాఖ ఏఈ రిజ్వాన్ లకు దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట గ్రామస్తులతో కలిసి దుబ్బాక రోడ్డు వెడల్పు మూలమలుపు సవరణ విద్యుత్ స్తంభాల ఏర్పాటు రోడ్డు మధ్య గల బోరు ప్రమాదకరంగా ఉన్నదని రోడ్డు ఇరువైపులా ఇనుప కంచెలతో నిర్మాణం చేయాలని ధర్మాజీపేట గ్రామస్తులు కమిషనర్ రమేష్ ఏఈ రిజ్వాన్ లకు కలసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అడిషనల్ డిసిపి




**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....**

వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా మంగళవారం రోజున కమీషనర్ కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి అడిషనల్ డిసిపి, అడ్మిన్ కుశాల్కర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంతవరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందన్నారు. ఇతిహాసాల్లో మొదటిది రామాయణం, రామాయణాన్ని రచించింది ఒక బోయ కులానికి చెందిన చోరుడు అయిన వాల్మీకి అని ఆయన ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా, కవులుగా మారారనీ అన్నారు. ముఖ్యంగా పెద్దబాలశిక్ష అనే పుస్తకంలో అన్ని అంశాలతో కూడినవి నేర్చుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి గొప్ప వారి చరిత్రల గురించి తెలుసుకోవడం చదవడం వారి అడుగుజాడల్లో నడవడం నేటి యువతీ యువకులకు చాలా ముఖ్యమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, కార్యాలయ సూపరిండెంట్లు ఫయాజుద్దీన్, నిమ్మల అలీషా, కమిషనర్ కార్యాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొదటి స్థానంలో సిద్దిపేట ఆర్టీసీ డిపో.......

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**



బతుకమ్మ,దసరా పండుగలకు హైదరాబాద్ నుండి గ్రామాలకు వచ్చిన ప్రయాణికులను తిరుగు ప్రయాణంలో ఈ నెల 05 న 6 న హైదరాబాద్ వెళ్లడానికి స్థానిక మోడల్ బస్టాండ్ లో ప్రయాణికులు పోటెత్తడంతో అధికారులు మరియు సూపర్వైజర్లు స్వయంగా పర్యవేక్షించి ప్రయాణికులకు సరిపడే ట్రిప్పులు అదనంగా ఆపరేట్ చేయగా అందుకు రెండు రోజులకు గాను లక్ష కిలోమీటర్లు ఆపరేట్ చేయగా 73 లక్షల ఆదాయం రాగా సిద్దిపేట డిపో మెదక్ రీజియన్ లోని మొత్తం ఆదాయంలో మొదటి స్థానంలో రావడం జరిగిందని ఆర్టీసీ డిపో మేనేజర్ రఘు మంగళవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు. మొదటి స్థాన%శీ% రావడానికి ఆదరించిన ప్రయాణికులకు పేరుపేరున ఆయన ధన్యవాదాలు తెలిపారు. సిబ్బంది డబల్ డ్యూటీలు చేసి అత్యధిక కిలోమీటర్లు తిప్పి అత్యధిక ఆదాయం రావడానికి సహకరించిన ఉద్యోగులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే కాలంలో ఉద్యోగులు ఇదే స్ఫూర్తితో పనిచేసి సిద్దిపేట డిపోను రాష్ట్ర స్థాయిలోనే మొదటి స్థానంలో తీసుకురావడానికి కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణికులు ప్రయాణించి క్షేమంగా సురక్షితంగా చేరుకోవాలని సూచించారు. ప్రైవేటు వాహనాలు ఆశ్రయించి ప్రమాదాలు కొని తెచ్చుకోకూడదనీ ప్రయాణికులకు విజ్ఞప్తి చేసారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో మంగళ వారం రోజున నిర్వహించిన శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొని వాల్మీకి చిత్రపటానికి పూల మాల వేసి ఘన%శీ%గా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ దినం జాతిని గుర్తుంచుకునే రోజని అన్నారు. ప్రపంచం ఉన్నంతవరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందన్నారు. ఇతిహాసాల్లో మొదటిది రామాయణం, పెద్దది మహాభారతం. అలాంటి రామాయణాన్ని రచించింది ఒక బోయ కులానికి చెందిన చోరుడు అయిన వాల్మీకి అని చెప్పారు. ఆయన ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా, కవులుగా మారారు ముఖ్యంగా పెద్దబాలశిక్ష అనే పుస్తకంలో అన్ని అంశాలతో కూడినవి నేర్చుకోవడం జరుగుతుందన్నారు. ఇలాంటి గొప్ప వారి చరిత్రల గురించి తెలుసుకోవడం నేటి తరానికి చాలా అవసరమని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జడ్పిసిఈఓ రమేష్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి సయ్యద్ రఫీ పాల్గొన్నారు.



## ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**తూప్రాన్, మేజర్ న్యూస్:**



భారతీయ ఋషి, రత్నాకరుడు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమీషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి సిబ్బందితో కలిసి ఘన నివాళులు అర్పించారు, కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మధు , ప్రశాంత్ , భూపతి రెడ్డి, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్వోసీ చెక్కు అందజేత

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

మండలంలోని మూసాపేట గ్రామానికి చెందిన గోసాయిపల్లి సాయమ్మ తీవ్ర అనా గ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా ఆమెకు ఎల్ఎసీ ద్వారా మంజూరైన రూ.2.50 లక్షల చెక్కును జహీరాబాద్ ఎంపీ సురేష్శట్కార్ మంగళవారం అందికేశారు. హైద్రాబాద్లోని మినిష్టర్స్ క్వార్టర్స్ గల ఆయన నివాసంలో సాయమ్మకు కొడుకు మల్లేశానికి చెక్కును అందించారు. వెంట పీసీసీ సభ్యులు కర్నె శ్రీనివాస్, మే మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జైహింద్రెడ్డి ఉన్నారు.

## వాహనదారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

**రేగోడు మేజర్ న్యూస్:**



వాహనదారులు నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పు అని ఎస్సై పోచయ్య హెచ్చరించారు. మంగళవారం రేగోడులో ఎస్సై తన సిబ్బందితో కలిసి వాహనాల తనకి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమానులపై చర్యలు తప్పవని హెచ్చరించారు, కారు డ్రైవింగ్ చేసేవారు తప్పనిసరిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, ఆటోల్లో సామర్థ్యానికి మించిన ప్యాసింజర్స్ ఎక్కించుకోవద్దని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

## మానవత్వాన్ని చాటుకున్న యూత్ సభ్యులు.

**రామాయంపేట మేజర్ న్యూస్**



మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ మండలం మండలంలోని కొచ్చెర్వు తండాలో మృతి చెందిన నిరుపేద వృద్ధుని అంత్యక్రియలకు యూత్ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. తండాకు చెందిన ముడావత్ పుల్యానాయక్ (75) సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద స్థితిలో ఉన్న మృతుని కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించడానికి గాను ఇబ్బందులపాలు కావద్దనే ఉద్దేశంతో ఔరంగాబాద్ తండా గంగానాయక్ యూత్ అసోసియేషన్ సభ్యులు రూ. ఐదు వేలు ఆర్థిక సహాయం అందజేశారు. దీనితో దహన సంస్కారాలు పూర్తి చేశారు. కార్యక్రమంలో సంఘం అద్యక్షుడు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.



## భవానీ ఆలయంలో చండీ హెూమం

**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

పెద్దశంకరంపేట భవానీమాత ఆలయంలో మంగళవారం ఆలయ ఆవరణలో చండీ హెూమంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరాపండుగ తర్వాత వచ్చే పౌర్ణమిరోజు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ దర్మకర్త రంగరి నౌలే సంతోష్కుమార్ తెలిపారు. ఆలయంలో అమ్మవారికి అభిషేకాలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ప్రతీ ఒక్కరూ పిల్ల పాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి పల్లకీసేవ నిర్వహించారు

## పటిష్టంగా సమాచార హక్కు చట్టం వారోత్సవాలు

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**



సమాచార హక్కు ( ఆర్టిఐ ) చట్టం, 2005, ప్రభుత్వ అధికారుల పనితీరులో పారదర్శకత , జవాబుదారీతనాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఒక మైలురాయి చట్టం గా ఉందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార హక్కు చట్టం వారోత్సవాలపై కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమైన చట్టం అమలులోకి వచ్చినందుకు ప్రభుత్వం నుండి సమాచారం పొందే హక్కు గురించి పౌరులలో అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం అక్టోబర్ 5 నుండి 12 వరకు ఆర్టిఐ వారోత్సవాన్ని జరుగుతాయన్నారు. ఈ వారంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టరేట్లు, రెవెన్యూ డివిజన్లు మరియు మండల ప్రధాన కార్యాలయాలలో అన్ని విభాగాలలో ఆర్టిఐ దినోత్సవ వేడుకలు 2025 నిర్వహించాలని అన్నారు.

# ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆటో యూనియన్ సభ్యులు ఆర్థిక సహాయం



**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలోని చర్చి బస్తీకి చెందిన యాదగిరి అనే ఆటో డ్రైవర్ ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందాడు. దీంతో ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లు బాధిత డ్రైవర్ కుటుంబానికి అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందించారు. అంతా ఏకమై ముప్పై వేల రూపాయలు30,000 జమచేసి ఆటో యూనియన్ ప్రెసిడెంట్, రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మృతుడి భార్య సత్యభామ'కు ఆర్థిక సహాయాన్ని అందించి పెద్ద మనసు చాటుకున్నారు. కష్టాల్లో ఉన్న కుటుంబానికి వెన్నుదన్నుగా నిలిచిన యూనియన్ ఆటో డ్రైవర్లను వరప్రసాద్ రెడ్డి అభినందించారు. కుటుంబానికి చేయూతనందించిన యూనియన్ సభ్యులకు, నాయకులకు బాధిత కుటుంబం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు నాగిరెడ్డి, జంగిరెడ్డి, రామ్ చంద్ర రెడ్డి, లక్ష్మీనారాయణ, కృష్ణ, ప్రశాంత్, రాము, మాధవ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం దసరా పండుగ సందర్భంగా ఆత్మీయ ఆలింగన సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం పొత్తిరెడ్డిపల్లి చౌరస్తా విద్యానగర్ కాలనీలోని రోడ్ నెంబర్ 3 లో గల కమ్యూనిటీ హాల్లో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు మరియు టిపిసిసి ఉప అధ్యక్షులు మాజీ స్కోర్ చైర్మన్ సంగమేశ్వర్ మరియు ప్రముఖ న్యాయవాది ఆర్ఎస్ఎస్ భావజాలం కలిగిన ఆధ్యాత్మికవేత్త శివ శ్రీ వీరా రెడ్డి సంగమేశ్వర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు సంఘం తరఫున చేపట్టడం చాలా సంతోషదాయకమని పేర్కొన్నారు సంఘం అంటే అందరు కలిసి మెలిసి పోవడం అని చెప్పారు. వీరా రెడ్డి గారు 12వ శతాబ్దంలో బసవేశ్వరుడు ఎవరైతే వ్యక్తులు లింగ దారుణ చేసుకుంటారో వాళ్లందరూ లింగాయతులని అని అప్పుడే చెప్పారని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సెంట్రల్ కమిటీ మెంబర్ శివకుమార్ మరియు ప్రధాన కార్యదర్శి దినేష్ పాటిల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అనిల్ మేడిపల్లి సర్పంచ్ ప్రవీణ్ ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు శివ చరణ్ సంగారెడ్డి జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు ధనంజయ అధ్యక్షుడు పృథ్వీరాజ్ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్ కోశాధికారి గోవు రాజు ఉపకోశాధికారి శివకుమార్ ఉపాధ్యక్షులు రాజేశ్వర్ స్వామి సంగిశెట్టి భరతప్ప ముఖ్య సలహాదారులు శివకుమార్ అడ్వకేట్ సంగమేశ్వర అడ్వకేట్ సలహాదారులు పట్లోళ్ల చంద్రశేఖర్ శివ శంకర్ కప్పాటి శ్రీనివాస్ కార్యదర్శులుచంద్రశేఖర్ శివకుమార్ జగదీశ్వర్ గౌలీ శ్వర్ ప్రభు లింగం ప్రభు సంగమేశ్వర్ ఈశ్వరప్ప రవీందర్ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి వినీత ఉపఅధ్యక్షురాలు వీరమణి నిర్మల అనిత శ్రీదేవి రాణి మరియుమాజీ కౌన్సిలర్ రామప్ప వీరశైవసమాజం అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్ కోశాధికారి సంతోష్ పాటిల్ యువజన అధ్యక్షులు బుగ్గనగారి మల్లికార్జున్ ప్రధాన కార్యదర్శి నవీన్ మహిళా సంఘం అధ్యక్షులు అరుణ మాజీ అధ్యక్షులు మధు శేఖరు, చంద్రకాంత్ రవిశంకర్ చెల్మెడ బసవరాజ్ శ్రీశైలం అశోక్ వీర మల్లేష్ మహాదేవ్ గారి సదా శివుడు మాటూరు మనోహర్ వీరన్న హనుమప్ప వైద్యనాథ్ శంకర్ మాజీ పారా మిలటరీ అధ్యక్షుడు సంగమేశ్వర్ సదాశివపేట మండల అధ్యక్షులు సంగమేశ్వర్ రాయికోడ్ అధ్యక్షులు పవన్ కుమార్ జరాసంగం అధ్యక్షులు సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడిన అనంతరం నీట్ ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి గవర్నమెంట్ కోటాలో ఎంబిబిఎస్ సీటు సంపాదించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మానం చేశారు తర్వాత వచ్చిన అతిథులులందరూఆత్మీయ ఆలింగణం చేసుకొని అందరూ దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో వ్యాఖ్యాతగా రిటైర్డ్ టీచర్ మానయ్య వ్యవహరించారు

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రమైన రాయికోడ్ తో పాటు వివిధ గ్రామాలలోనీ నల్లంపల్లి,మహ్మదాపూర్,పిప్పడ్ పల్లి,కర్చల్, హస్నాబాద్,కుస్నూర్,ఇటికేపల్లి,జాంబిగి(కె) తదితర గ్రామాలలో పవిత్ర కావ్యం రామాయణాన్ని రచించిన ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి ని పురస్కరించుకుని మంగళవారం నాడు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేసి మహర్షి వాల్మీకి చిత్రపటాలకు,విగ్రహాలకు పూజాకార్యక్రమాలు నిర్వహించి జయంతి వేడుకలను ఘనంగా చేయడం జరిగింది. ఈయొక్క కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి అయ్యప్పల ఆత్మీయ సమ్మేళనం




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మంగళవారం సంగారెడ్డి జనప్రియ హెూటల్లో అయ్యప్పల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ అలాయ్ బలాయి కార్యక్రమంలో సంగారెడ్డి లోని అయ్యప్ప స్వాములు హాజరై ఒకరికొకరు విజయదశమి శు భాకాంక్షలు తెలియజేసారు. అయ్యప్పల బంధం గొప్పదని ఒకరికొకరు స్నేహభావంగా మెలగాలని వారు ఆకాంక్షించారు. సంగారెడ్డి నుంచి శబరిమల పాదయాత్రగా వెళ్లిన స్వాములు సురక్షితంగా వెళ్లి తిరిగి రావాలని సంగారెడ్డి అయ్యప్పలు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి పట్టణ గురు స్వాములు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# వైభవంగా అమ్మవారి ఊరేగింపు

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



మండల కేంద్రమైన న్యాల్కల్ గ్రామంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని మంగళవారం నాడు గ్రామ పుర వీధుల గుండా ఊరేగింపు కార్యక్రమాన్ని వైభవంగా జరిగింది. ఈ ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి వేడుకలు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# జిపిఓగా పదోన్నతి పొందిన సుజాతకు ఘనంగా సన్మానించిన బాలాజీ సంతోష్ పాటిల్



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని చిమ్నాపూర్ గ్రామానికి చెందిన శ్రీమతి సిరూర్ సుజాత జూనియర్ అసిస్టెంట్ నుండి పదోన్నతి పొంది గుంజటి గ్రామానికి గ్రామ పాలన అధికారిగా జి పి ఓ గా నియామకం అయిన సందర్భంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈయొక్క కార్యక్రమంలో బాలాజీ సంతోష్ పాటిల్ ,సుభాష్, శివకుమార్, సందీప్ పాల్గొనడం జరిగింది.

# భవానీ మందిరంలో కుంకుమార్చన

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

హాట్కర్ పేట్ సదాశివపేట లో భవసార్ క్షత్రియ సమాజ్ భవాని మందిరంలో అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన ,హారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు...నిర్వాహకులు చింత సాయినాథ్ ని శాలువాతో సన్మానించారు...కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ చింత గోపాల్, %ూాజూ% చైర్మన్ రత్నాకర్ రెడ్డి, ముద్ద నాగు, శ్రీధర్ రెడ్డి, ఖలీం పటేల్, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు

# కాళేశ్వరం కేసీఆర్ జగిరా..?

## -ఎవరి జాగిరని సింగూరు నుండి 16 టీఎంసీల నీరు తరలించావు..
## -అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్‌పై హరీష్‌రావు విమర్శలు
## -స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు గుణపాఠం తప్పదు
## పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంగమేశ్వర్



**అందోల్ మేజర్ న్యూస్:**

ప్రజాధనంతోనే కాళేశ్వరం, మల్లన్నసాగర్ ప్రాజెక్ట్‌లు కట్టారని ఎవరి తాతల సొత్తుతో కట్టలేదని పీసీసీ ఉపాధ్యక్షుడు పి.సంగమేశ్వర్ విమర్శించారు. వట్ పల్లి లో జరిగిన సభలో హరీష్ రావు ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. జోగిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మల్లన్నసాగర్ నుండి హైద్రాబాద్‌కు నీటిని తరలించాలన్న ఆలోచన ఉంటే రేవెంత్ జాగీరా అని మాజీ మంత్రి హరీష్‌రావు అనడం సబబుకాదని, మల్లన్నసాగర్, కాళేశ్వరం ప్రాజెక్టులు కేసీఆర్ జాగీరా అని ఆయన ప్రశ్నించారు. సింగూరు నీటిని ఎలాంటి జీఓ లేకుండా 16 టీఎంసీల నీటిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు ఎవరి జాగీరని తరలించారని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్ ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపణలు చేస్తున్నారని బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోగా, ఎంపీ ఎన్నికల్లో ఒక్క సీటు గెలుపొందకపోగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా గుండుసున్నా తప్పదని అన్నారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన దోపిడి ఒక్కొక్కటిగా బయట పెడుతున్నందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అయ్యారు. అలయ్%-%బలయ్ కార్యక్రమాల్లో రాజకీయ విమర్శలు చేయడం సిగ్గు చేటని, పండగ పేరుతో రాజకీయాలు చేస్తారా? అంటూ ఆయన ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేర లక్ష కోట్లు ప్రజాధనాన్ని కేసీఆర్ ప్రభుత్వం దుర్వినియోగం చేసిన విషయాన్ని కమిషనే తేల్చలేదా అని ప్రశ్నించారు. పదేళ్ల పాలనలో ఒక్క రేషన్‌కార్డు కూడా ఇవ్వలేదని, ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే అర్హులైన వారందరికి రేషన్‌కార్డులను పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కమిషన్లు తీసుకున్నట్లు కేసీఆర్ స్వంత కూతురు కవిత చేసిన వ్యాఖ్యాలను ఖండించే దమ్ముందా హరీష్‌రావుకు ఉందా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పాలనలో గల్లీ గల్లీలో బెల్టు షాపులను ప్రోత్సహించిందని, ఒక్కసంవత్సరం ముందుగానే వైన్స్ టెండర్ల డిపాజిట్లను వసూలు చేసుకుని దొచుకున్నారని ఆయన విమర్శించారు. యూరియా పంపిణీ కేంద్ర ప్రభుత్వం భాద్యతయని, రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పుబట్టడం అజ్ఞానానికి నిదర్శనమన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావు నోరు అదుపులో పెట్టుకోవాలని, సీఎం రేవెంత్‌రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వంపైన విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.

**వేయ్యి కోట్లతో అందోలులో అభివద్ధి పనులు :**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే అందోలు నియోజకవర్గ వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సీ.దామోదర్ రాజనర్సింహ సుమారు వెయ్యి కొట్లతో అభివద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. వట్‌పల్లి రోడ్లు గుంతలుగా ఉన్నాయని మాట్లాడిన హరీష్‌రావుకు గత పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కనిపించలేదా? ఎమ్మెల్యేగా ప్రతి రోజు ఆ రోడ్లపై తిరిగిన క్రాంతికిరణ్ ఎందుకు మరమ్మత్తులు చేయించలేదని ఆయన ప్రశ్నించారు. జోగిపేట మీదుగా హైవే రోడ్డును విస్తరించకుండా పట్టణ అభివద్ధికి ద్రోహం చేసింది బీఆర్ఎస్ నాయకులేనని, అప్పట్లో కాంట్రాక్టుల వద్ద కమిషన్‌లు తీసుకొని నోరుమూసుకోలేదా అని విమర్శించారు. జోగిపేటకు పూర్వవైభవం తీసుకువచ్చేందుకు అజ్జమర్ర%-%జోగిపేట వరకు రోడ్డు రూ.80 కోట్ల రూపాయలతో పనులు జరుగుతున్నాయన్నారు. అందోలు వద్ద 150 పడకల ఆసుపత్రి నిర్మాణానికి రూ.60 కోటు, అందోలు వద్ద నర్సింగ్ కళాశాలకు రూ.43 కోట్లు, తక్కెడ పల్లి చౌరస్తా నుంచి గార్లపల్లితో పాటు ఏడు గ్రామాలను కలుపుతూ రోడ్డు నిర్మాణానికి రూ.30 కోట్లు, కంకోల్, సింగీతం, ఎల్లుపేట, నేరడిగుంట గ్రామాల్లో పీహెచ్‌సీల నిర్మాణానికి రూ.7.35 కోట్లు మంజూరు చేశారని ఆయన చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ అంజయ్య, మార్క్ ఫెడ్ డైరెక్టర్ ఎస్. జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ ఛైర్మెన్ లు ఎం.జగన్మోహన్ రెడ్డి, కొప్పుల లక్ష్మి, సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లయ్య, మాజీ ఎఎంసి ఛైర్మెన్ దిగంబర్, మండల పార్టీ అధ్యక్షులు శివరాజ్, దిలీప్, మాజీ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, శంకర్, చందర్ లు పాల్గొన్నారు.

## భవాని మందిరంలో కుంకుమార్చన.

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

మంగళవారం నాడు భవసార క్షత్రియ సమాజ్ శ్రీ భవాని మందిరంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వాదోని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకము,క్షత్రియ సమాజ్ మహిళలు అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించడం జరిగింది. కుంకుమార్చన అనంతరం అమ్మవారికి హారతి, పాల్గొన్న భక్తులందరికీ మహా అన్నప్రసాద వితరణ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. భవసార క్షత్రియ సమాజం సభ్యులు అర్జున్ రావు, శ్రీనివాస్, పతంగి రాజు, లేండాలి త్రయంబక్, ఎం. తులసీదాస్, ఎం. సంజయ్, హరికుమార్, లక్ష్మీకాంత్, నాగేష్, రమేష్, గోవర్ధన్, దయానంద్, సాయి.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, నాయకులు చింత సాయినాథ్, శంకర్ గౌడ్ ,శ్రీధర్ రెడ్డి, గందగే రాజు, తదితరులు పాల్గొన్నారు.



## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకురాలు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సదాశివపేట పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానము ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పిల్లోడి చంద్రశేఖర్ వర్షిణి దంపతుల కుమార్తె పిల్లోడి నాగ రిక్షిత పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబసభ్యులు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి ప్రతేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించి, స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయానికి సంబంధించిన అయ్యప్ప మాలలు ధరించిన స్వాములందరికి బిక్షను ఏర్పాటు చేశారు. తదుపరి శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి భక్తులందరికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమము నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు సతీమణి శ్రీమతి. పులిమామిడి మమత హాజరై అమ్మవారిని దర్శించుకుని తదుపరి చిన్నారి నాగ రిక్షితకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో లక్ష్మి, విజయ, జ్యోతి, జయమ్మ, శశికళ, పార్వతి, ఐశ్వర్య, స్వాతి, కళావతి, సుగుణ, మల్లేశం, శ్రవణ్, శివ, లోకేష్, రాగం అనిల్, అఖిల్, ఈశ్వర్, తాలెల్మ రాము, రాణి, మొదలగు వారు పాల్గొన్నారు.



## 5వ రోజు పాదయాత్రలో మునిపల్లి మండల వాసులు

**మునిపల్లి, మేజర్ న్యూస్ :**



మహారాష్ట్రలోని శక్తి స్వరూపిణి తుల్జా భవాని మాతను దర్శించుకోవడానికి మునిపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు పాదయాత్రగా తరలి వేళ్ళుతున్నారు. ఈ నెల 3న కంకోల్, బుదేరా, మల్లికార్జునపల్లి, లోనికాలన్, ఖమ్మంపల్లి తదితర గ్రామాల నుంచి బయలు దేరారు. ఐదవ రోజు మంగళవారం మహారాష్ట్రంలోని వసంత నగర్ చేరుకున్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి గత 15 సంవత్సరాలుగా 230 కిలో మీటర్లు పాద యాత్ర చేస్తున్నామని కంకోల్ గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమం లో రాజేశ్వర్ స్వామి, అనిల్ కుమార్ పాటిల్,రమేష్, వార్త అంజన్న,రాజు, అంజయ్య, చె న్నయ్య స్వామి, శివకుమార్ స్వామి, మహేష్, పరమేశ్వర్ స్వామి, రాము పాటిల్, రాజు మహిళలు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ (ఐ బి) నుండి బసవేశ్వర విగ్రహం వరకు బైపాస్ రోడ్డు పనులను పరిశీలించిన జగ్గారెడ్డి.

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి పట్టణంలోని బైపాస్ రోడ్డు పనులను పరిశీలించిన జగ్గారెడ్డి గారు రోడ్డు పనులు ఆలస్యం పై అసహనం వెక్తం చేయడం జరిగింది పనుల జాప్యానికి కారణాలను HMDA అధికారులను అడిగి తెలుసుకున్నారు రోడ్డుకు ఇరువైపులా చెట్లు కరెంటు స్తంభాలు వల్ల రోడ్డు పనులు జాప్యం జరుగుతుంది అన్నారు డిప్యూటీ ఇంజినీర్ ఎలక్ట్రిసిటీ ఫారెస్ట్ అధికారులను స్వయంగా పరిశీలనకు తీసుకెళ్లి తగు సూచనలు చేయడం జరిగింది పనులు వేగంగా చేయాలని ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని తెలిపారు బై పాస్ రోడ్డు లో నాలుగు జంక్షన్ లు ఏర్పాటు చేయాలని సూచించారు అన్ని శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో %ఎవీణూ% ఏఈ వెంకన్న,ఎలక్ట్రిసిటీ ఆడిఈ లక్ష్మన్, ఆర్ అండ్ బి డిఈ రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ డి ఈ రఘు ఫారెస్ట్ అధికారులు, నియోజకవర్గ ఇంచార్జి జూలకంటి ఆంజనేయులు,సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి,నాయకులు తోపాజి అనంత కిషన్,కూన సంతోష్,షఫీ, కిరణ్ గౌడ్, మహేష్, వెంకట్రాజు, ఉదయభాస్కర్,విక్రాంత్ శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వాల్మీకి జీవితం..అందరికీ ఆదర్శం

## ఇతిహాసాల్లో మొదటిది రామాయణం
## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్ నగేష్ బీసీ సంక్షేమ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంత వరకు రామాయణ, వాల్మీకి చరిత్ర ఉంటుందని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణమని వాల్మీకి మహర్షి చూపిన బాటన ప్రతి ఒక్కరూ నడిచి నీతి నిజాయితీతో జీవించాలన్నారు. మానవతా విలువలను, ఉన్నతమైన అంశాలను రామాయణం అడుగడుగునా మనకు బోధిస్తుందని, అటువంటి గొప్ప కావ్యాన్న రచించిన మహర్షి వాల్మీకి జయంతిని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# బ్యాంకర్లు నిర్దేశించిన రుణా లక్ష్యాలను సాధించాలి



## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

ప్రభుత్వ ,ప్రైవేటుబ్యాంకర్లు నిర్దేశించిన రుణా లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ బ్యాంకు అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా బ్యాంక్ అధికారులతో గూగుల్ మిట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా అంటేనే వ్యవసాయ ఆధారిత జిల్లా అని, ఈ సంవత్సరం అధిక మొత్తం కంటే ఎక్కువగా వర్షాలు పడడం వల్ల ఖరీఫ్- రబి సీజన్లో సమృద్ధిగా పంటలు పండే అవకాశం ఉందన్నారు. డిసెంబర్ మాసం కల్లా 80 శాతం రుణ లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రజా అవసరాల కోసం ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకులు ప్రతి బ్రాంచ్ ను,ప్రతి సెక్టార్ ను టార్గెట్ గా చేసుకొని నిర్దేశించిన రుణాల లక్ష్యాలను సాధించాలన్నారు. వ్యవసాయ ,పారిశ్రామిక, స్వయం సహాయక ,ముద్ర, ఎమ్మెస్ ఎం ఈ , సూక్ష్మ, చిన్న ,మీడియం ఎంటర్ప్రైజెస్, ల నిర్దేశించిన రుణాలను ఆర్బీఐ నిబంధనల మేరకు, ప్రజా అవసరాల కొరకు అందించాలన్నారు. బ్రాంచ్ ల వారీగా బ్యాంక్ మేనేజర్లతో మాట్లాడి నిర్దేశించిన రుణాల లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ ...... డిఆర్డిఏ శ్రీనివాసరావు, బ్యాంక్ అధికారులు మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు

# హక్కులు సాధించేవరకు సమ్మె కొనసాగిస్తాం

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**



హక్కులు సాధించుకునే వరకుసమ్మె కొనసాగిస్తామనితెలంగాణ డైలీ వైజ్, కాంటినిజెంట్ వర్కర్ల జేఏసి రాష్ట్ర కన్వీనర్ మాడే పాపారావు హెచ్చరించారు. తెలంగాణ గిరిజన ఆశ్రమ స్కూల్స్ పనిచేస్తున్న డైలీ వైజ్, కాంటినిజెంట్ వర్కర్ల జేఏసి ఆధ్వర్యంలో వర్కర్లు మంగళవారం మెదక్ లోని గిరిజన కళాశాల హాస్టల్ ముందుచేపట్టిన సమ్మె 26వరోజుకుచేరింది. వీరిసమ్మెకు మద్దతు తెలిపి సమ్మె లో పాల్గొని మాడే పాపారావు మాట్లాడుతూ 26రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యే లను కలిసి తమ గోడు చెప్పుకున్నామని, అయినా వారిలో చలనం రావడం లేదని ఆరోపించారు. తమేమి గోంతెమ్మ కోరికలు కోరడం లేదని, తమకు న్యాయ బద్దంగా ఇవ్వాల్సిన బెనిఫిట్స్ మాత్రమే అడుగుతున్నామన్నారు. 212 జీవో ను సవరించి 2014 నాటికి ఐదెండ్లు సర్వీస్ ఉన్న వారందరిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించాలన్నారు. కొత్త మెనూ పెరిగిన పనిభారానికి అనుగుణంగా కార్మికులను పెంచలన్నారు. పూర్తికాలం పనిచేస్తున్న కార్మికులకు పూర్తి వేతనాలు ఇవ్వాలన్నారు. విద్యార్థులతో పాటు కార్మికులకు కూడా రెండు జతల యూనిఫాం, ఐడి కార్డులుఇవ్వాలన్నారు. కార్మికులకు రూ 10 లక్షల ప్రమాద భీమా కల్పించాలని కోరారు. ఏండ్ల తరబడి అనేక సమస్యలతో సతమతమవుతున్నామని, వేంటనే సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం యూనియన్ ప్రధాన కార్యదర్శి జె. సునంద కోశాధికారి ఏ. మాధవి సలహాదారు నూనె శేఖర్ ఉపాధ్యక్షులు డి. సువర్ణ సభ్యులు భూలక్ష్మి,జ్యోతి, పెంటమ్మ,రజిత,కిషన్,సురేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాత కక్షలతో పథకం ప్రకారమే యాదగిరి హత్య..

## ముగ్గురు అన్నదమ్ములు కలిసి బండ రాయితో మోది దారుణం..
## నిందితులు రిమాండ్ కు తరలింపు.
## తూప్రాన్ డీఎస్పి నరేందర్ గౌడ్.




**రామాయంపేట మేజర్ న్యూస్**

మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో పాత కక్షల కారణంగా చోటుచేసుకున్న ఉప్పరి యాదగిరి హత్య కేసు పథకం ప్రకారమే జరిగినట్లు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు. మంగళవారం రామాయంపేట పోలీస్ సర్కిల్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఆయన ఈ వివరాలను వెల్లడించారు. డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం... శాలిపేట గ్రామానికి చెందిన ఉప్పరి శ్యాములు, ఉప్పరి రాములు, ఉప్పరి ఎల్లం ముగ్గురు అన్నదమ్ములు కలిసి అదే గ్రామానికి చెందిన ఉప్పరి యాదగిరిని బండరాయితో మోది దారుణంగా హత్య చేశారు. మృతుడు యాదగిరి గతంలో గ్రామంలో దొంగతనాలు చేస్తూ ఉండేవాడు. అతనిపై పలు కేసులు కూడా నమోదయ్యాయని డీఎస్పీ తెలిపారు. గతంలో యాదగిరి, నిందితుడు శ్యాములు తమ్ముడు సిద్దరామును కట్టెతో కొట్టి చంపే ప్రయత్నం చేశాడని, అలాగే నిందితుడు రాములు తమ్ముడు లక్ష్మణ్‌ను గొర్రెల దొంగతన కేసులో ఇరికించాడని, ఎల్లం భార్యను ఇబ్బంది పెట్టేవాడని విచారణలో తేలిందన్నారు. ఈ నేపథ్యంలో యాదగిరి వారిని తరచుగా బెదిరించడంతో ముగ్గురు నిందితులు ప్రతీకారం తీర్చుకునేందుకు పథకం రూపొందించినట్లు తెలిపారు. అక్టోబర్ 6న ఉదయం 10.30 గంటల సమయంలో ముగ్గురు నిందితులు కలసి యాదగిరి ఇంటికి వెళ్లి, అక్కడే బండరాయితో దాడి చేసి అతన్ని చంపినట్లు డీఎస్పీ వివరించారు. అదే రోజు రాత్రి 7 గంటల సమయంలో గవ్వలపల్లి ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ముగ్గురూ నేరాన్ని ఒప్పుకున్నారని చెప్పారు. ఈ కేసులో నిందితులు శ్యాములు, రాములు, ఎల్లంలను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు రామాయంపేట సీఐ వెంకటరాజా గౌడ్ తెలిపారు.

# శాంతియూత వాతావరణం లో ఎన్నికలు జరగాలి..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ తో పాటు ప్రైమ్ స్కూల్ తో పాటు చల్మెడ గ్రామాన్ని తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మకమైన పలు గ్రామాలను సందర్శించామన్నారు. స్థానిక ఎన్నికలు గ్రామపంచాయతీ జెడ్పిటిసి,ఎంపిటిసి ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలని ఓటర్లకు అధికార యంత్రంగానికి సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్, ఎంపీడీవో రాజిరెడ్డి, ఎస్సై రాజేష్, ఇన్చార్జ్ ఎంపీఓ వెంకట నరసింహారెడ్డి, పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు అరుణ, తదితరులు పాల్గొన్నారు.

